




# తెలంగాణ ఉద్యమంలో ఉరిమాడు

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది


## ప్రజాదర్బార్‌తో ప్రజలకు అండగా ఉన్నాడు



ఎమ్మెల్సీ అయిన శంభీపూర్ రాజు తెలంగాణా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ నాయకుడు కేసీయార్ వెన్నంటే ఉంటూ కేసీయార్ ఆదేశాల మేరకు ఆయన ఏ పని అప్పగించినా చేస్తూ వచ్చారు. తెలంగాణా సాధనే తమ జీవితంలో అసలు సిసలు పండగ అంటారు శంభీపూర్ రాజు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణాను కేసీయార్ అద్భుతంగా అభివృద్ధి చేస్తే.. ప్రభుత్వంలో భాగంగా శంభీపూర్ రాజు తన పరిధిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తున్నారు. 365రోజులూ ప్రజలతో మమేకం అవుతూనే ఉంటారు. వారి సమస్యలను పరిష్కరించడంతోనే ఆయన దిన చర్య మొదలవుతుంది. అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా ఎవరింటికి వచ్చి తలుపు తట్టి నాకీ సమస్య ఉందని చెప్పుకుంటే చాలు అప్పటికప్పుడు దాన్ని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తారు. గోడు చెప్పుకోడానికి వచ్చిన వారికి భరోసా ఇస్తారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడం కోసమే నిత్యం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు శంభీపూర్ రాజు. ఏదో ఒక సమస్యతో వచ్చే వారికి వారు వచ్చిన సమయాన్ని బట్టి ఫలహారాలు, భోజనాలు కూడా పెట్టించి వారి పనులు చేపిపెట్టి వారిని సంతృప్తి పర్చి మరీ పంపిస్తూ ఉంటారు. దీన్ని తన జీవితంలో ఒక భాగంగా మలుచుకున్నారు కాబట్టే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీయార్ దృష్టిలో పడ్డారు.




మమేకం అయ్యే నాయకులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చే పార్టీ కావడంతో బి.ఆర్.ఎస్. లో శంభీపూర్ రాజు కు ఆయన ప్రయత్నాలు చేయకుండానే పదవులు గౌరవాలు వాటంతట అవిగా వచ్చాయి. అలానే ఎమ్మెల్సీ అయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు అయ్యారు. శాసన మండలిలో విప్ అయ్యారు. ఇపుడు ఏకంగా మల్కాజగిరి లోక్ సభ స్థానం ఎంపీ అభ్యర్థి అయ్యారు.





ప్రజలతో





### కాంగ్రెస్, బిజెపిలకు డిపాజిట్లు రాకుండా చేస్తా

#### పార్టీ అధినేత కేసీయార్‌కు మల్కాజగిరినే మణిహారంగా అందిస్తా

#### లోక్ సభ ఎన్నికలకు సమరభేరి మోగించిన శంభీపూర్

తనపై నమ్మకంతో మల్కాజగిరి అభ్యర్థిగా తన పేరును పరిగణించినందుకు పార్టీ నాయకత్వానికి శంభీపూర్ రాజు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. తనకు



రాజకీయ భిక్ష పెట్టిన కేసీయార్ .. తనను ఓ తమ్ముడిలా భావించి దిశానిర్దేశనం చేస్తూ తన ఎదుగుదలకు కారకులైన కేటీయార్ ల రుణాన్ని జీవితంలో తీర్చుకోలేనంటున్నారు శంభీపూర్ రాజు. ఎప్పుడూ తనకు తన కుటుంబానికి మద్దతుగా నిలుస్తోన్న లక్షలాది మంది మేడ్చల్ మల్కాజగిరి జిల్లా ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాను గోస పెడుతోన్న కాంగ్రెస్, బిజెపిలను ఓడించి భారీ మెజారిటీతో గెలిచి కేసీయార్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానంటున్నారు శంభీపూర్ రాజు. ఎంపీగా గెలిచి మల్కాజగిరి పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుండి రావల్సిన నిధులు.. పనులకు సంబంధించిన అనుమతులను అవసరమైతే కొట్లాడి అయినా సాధించుకుని వస్తానంటున్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణా ప్రజలు బి.ఆర్.ఎస్. కు అన్ని ఎంపీ స్థానాల్లోనూ ఘన విజయాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405